# సిద్ధపడుట

## చదువుటకు నియమించినవి #33

VII. ప్రభువు పరిచర్యలో చివరి వారం (కొనసాగింది).
  E. మంగళవారం: "ప్రశ్నల మహా దినం" (కొనసాగింది).
    7. యెరూషలేము నాశనమును గూర్చియు రెండవ రాకడను గూర్చియు అపొస్తలులతో చర్చ (కొనసాగింది).
      సి. రెండవ రాకడను గూర్చిన ఉపదేశం (కొనసాగింది).
        2. ఉపమానములు, వాటికి సంబంధించిన ఉపదేశము:
          ఎ. పదిమంది కన్యకలు (మత్తయి 25:1–13).
          బి. తలాంతులు (మత్తయి 25:14–30).
          సి. గొర్రెలు, మేకలు (మత్తయి 25:31–46).
  F. బుధవారం : తుఫానుకు ముందు నెమ్మది.
    1. యేసు : సిద్ధపడుతున్నారు (మత్తయి 26:1, 2; యోహాను 13:1).
    2. సన్‌హెడ్రిన్ : పన్నాగం వేస్తుంది (మత్తయి 26:3–5; మార్కు 14:1, 2; లూకా 22:1, 2).
    3. యూదా : అప్పగింతకు సిద్ధపడుతున్నాడు (మత్తయి 26:14–16; మార్కు 14:10, 11; లూకా 22:3–6).
  G. గురువారం : పస్కాకు సిద్ధపాటు (మత్తయి 26:17–19; మార్కు 14:12–16; లూకా 22:7–13).
  H. శుక్రవారం : యేసు మరణ దినం.
    1. చివరి రాత్రి భోజనం.[1]
      ఎ. పస్కా ఆచరించబడింది (మత్తయి 26:20; మార్కు 14:17, 18; లూకా 22:14–18).
      బి. తగవుల విషయం గద్దింపు (లూకా 22:24–30).

## పరిచయం

సిద్ధపాటు అనే సంగతి మనలో ఎక్కువమందికి బాగా తెలుసు. సమయానికి కొంచెం ముందుగానే మనం సిద్ధపడతాం. పని చిన్నదైనా పెద్దదైనా, ఉద్దేశం ప్రశంసనీయమైనదైనా, ప్రశ్నార్థకమైనదైనా,[2] సిద్ధపడడం అవసరమైయుంటుంది. "రేపటి అవసరతల కొరకు నేడు సిద్ధపడడం తెలివైన పని అని ఎక్కువ మంది అంగీకరిస్తారు."[3] సిద్ధపాటును గూర్చి బైబిలు చాల సంగతులు తెలుపుతుంది: నోవహు ఓడను సిద్ధం చేశాడు (హెబ్రీ. 11:7). బాప్తిస్మమిచ్చు యోహాను క్రీస్తుకు మార్గం సిద్ధం చేశాడు (యెషయా 40:3; మలాకీ 3:1; మత్తయి 3:3); ప్రభువైన యేసు మనకొరకు స్థలం సిద్ధం చేశారు (యోహాను

14:1, 2; మత్తయి 25:24; హెబ్రీ. 11:16లను చూడు).

మంగళవారం ముగియడం నుండి శుక్రవారం ఆరంభానికి, అంటే, క్రీస్తు మరణం వరకు జరిగిన మార్పును గూర్చి ఆ వారం ఉద్దేశించబడింది. ఇందులో సిద్ధపాటు అనే అంశం చర్చించబడుతుంది.

## రెండవ రాకడకు సిద్ధపడుట[4] (మత్తయి 25:1-46)

మన గత పాఠంలో, మత్తయి 24:36లో రెండవ రాకడను గూర్చిన శిష్యుల ప్రశ్నలకు ప్రభువు బదులివ్వడాన్ని గూర్చి మాట్లాడుకున్నాం (24:3బి). ఆయన రాకడను గూర్చి ఎవనికీ తెలియదని ఆయన నొక్కి చెప్పారు (24:36–41) అందువలన ఆయన శిష్యులు ఎల్లప్పుడు సిద్ధంగా ఉండాలని తెలిపారు (25:42–51). సిద్ధంగా ఉండడమనే ఈ భావన 25వ అధ్యాయం వరకు కొనసాగింది.

### పదిమంది కన్యకలు (1–13 వచనాలు)

ఈ అధ్యాయం పదిమంది కన్యకల ఉపమానంతో ఆరంభమౌతుంది.[5] పెండ్లి కుమారుని కొరకు ఆ కన్యకలు సిద్ధపడుతున్నారు (1 వ.).[6] అతడు వచ్చినప్పుడు ఉత్సవం జరుగుతుంది, పెండ్లి విందు ఉంటుంది. ఆహ్వానపు కమిటీలో, పెండ్లి కుమారుడు వచ్చే మార్గానికి వెలుగును చూపుతూ ఆ స్త్రీలు దివిటీలను[7] పట్టుకోవాలి.

ఎదురు చూచిన పెండ్లికుమారుడు రాలేదు. దివిటీలలో ఉన్న నూనే హరించుకొని పోసాగింది. "బుద్ధిగల" వారుగా సూచింపబడిన కన్యకలు, నూనే ఎక్కువగా తెచ్చిపెట్టుకున్నారు (4 వ.). "బుద్ధిలేని"[8] వారుగా చెప్పబడ్డ కన్యకలు అలా చేయలేదు గనుక నూనే కొనుక్కొనుటకు అప్పుడు వెళ్లారు (3, 10 వచనాలు). అంతలో పెండ్లి కూమారుడు రావడం, అక్కడ వేచియున్నవారందరు అతనితో కూడా మందిరానికి విందుకు వెళ్ళడం తలుపు వేయడం జరిగిపోయింది. బుద్ధిలేని కన్యకలు తిరిగివచ్చేసరికి, అంతా ముగిసిపోయింది. వారు సిద్ధపడకున్నందున, ఆ సంబరంలో పాలుపంచుకోలేక పోయారు.[9]

"బుద్ధిగల" కన్యకలు తమ నూనెను తక్కినవారికి ఎందుకు పంచలేదోనని మనకు ఆశ్చర్యం కలుగవచ్చు. జవాబు ఆ ఉపమానపు వర్తింపులో కన్పిస్తుంది: పెండ్లి కుమారుడైన క్రీస్తు తిరిగి వచ్చునప్పుడు (మత్తయి 9:15; యోహాను 3:29లను చూడు), సిద్ధపాటును పంచుకునే అవకాశముండదు. నేను నీకొరకు సిద్ధపడలేను నీవు నాకొరకు సిద్ధపడలేవు. సిద్ధపాటనేది వ్యక్తిగతమయ్యింది. "... మనలో ప్రతివాడును తన్ను గురించి దేవునికి లెక్క యొప్పగింపవలెను" (రోమా. 14:12).

ఈ సవాలుతో ప్రభువైన యేసు ఈ ఉపమానాన్ని ముగిస్తున్నారు: "ఆ దినమైనను గడియయైనను మీకు తెలియదు గనుక మెలకువగా ఉండుడి" (మత్తయి 25:13).

### తలాంతులు (14–30 వచనాలు)

కన్యకల ఉపమానం వెంట తలాంతుల ఉపమానం చెప్పబడింది (14–30

వచనాలు). ప్రభువు రాకడకొరకు ప్రజలు వేచియుండుటను గూర్చి కన్యకల ఉపమానం చెప్పబడింది. మనం వేచియుంటుండగా పనిచేయవలసిన వారమైయుండాలని తలాంతుల ఉపమానం తెలియజేస్తుంది.

యెరూషలేము ప్రయాణానికి అంతంలో పలికిన మీనాల ఉపమానంలాంటిదే ఈ తలాంతుల ఉపమానం (లూకా 19:11-27), అయితే యిందులో వేరే విషయం నొక్కిచెప్పబడింది. రాజ్యస్థాపన వెనువెంటనే జరగదని తన శ్రోతలకు గుర్తుచేయడానికి మీనాల ఉపమానం చెప్పబడింది,[10] కాని ప్రభువుకు నమ్మకమైన దాసులుగా జనులు కొనసాగవలసిందని ఈ తలాంతుల ఉపమానం అంటుంది.

తలాంతుల ఉపమానంలో, ఒక యజమానుడు తన ముగ్గురు దాసులకు తన సొత్తును అప్పగించాడు:[11] ఒకనికి అయిదు తలాంతులు, మరియొకనికి రెండు తలాంతులు, యింకొకనికి ఒక తలాంతు నిచ్చాడు. "తలాంతు" అంటే "సామర్థ్యమని" మనం అనుకుంటాం గాని ఆ దినాల్లో తలాంతు అంటే నియమితమైన సొమ్ము - ఎక్కువ ధనం. తనకు అప్పగించిన తలాంతును పోగొట్టుకొంటాననే భయంతో ఒక తలాంతు వాడు, తనకివ్వబడిన డబ్బును తీసికొనిపోయి భూమిలో పాతిపెట్టాడు. యజమానుడు తిరిగి వచ్చినప్పుడు, తొలి యిద్దరు దాసులకు బహుమానాలివ్వగా, మూడవవానికి శిక్షవిధించాడు.

ఈ కొత్త ఆలోచన సిద్ధతను కలిగి ఉండాలని సందేశమిస్తుంది: క్రీస్తు రాకకు సిద్ధంగా ఉండడమంటే ఆయన పనిలో పూర్తిగా మనం మునిగి ఉండాలి. ఆయనను ఘనపరచడానికి మనకు యివ్వబడిన ఈవులను ఉపయోగించాలి.

**గొర్రెలు, మేకలు (31-46 వచనాలు)**

తన రాకడను బహు తేటగా చిత్రించే వర్ణనతో తెలిపి ప్రభువు తన చర్చను ముగిస్తున్నారు. భౌతికమైన, రాజకీయమైన రాజ్యాన్ని స్థాపించడానికి ప్రభువు వచ్చి, వెయ్యి సంవత్సరాలు భూమిమీద రాజ్యపాలన చేస్తారని కొందరు బోధిసున్నారు.[12] ఆయన రాకడవెంట తీర్పు జరుగుతుందని క్రీస్తు ప్రభువు సూచించారు (31, 32 వచనాలు).[13]

ప్రభువువారి దినాల్లో కాపరులు, గొఱ్ఱెలలోనుండి మేకలను ఎలా వేరుచేసేవారో - ఆలాగే తీర్పులో ప్రభువు జనులను వేరుచేస్తారు. గొఱ్ఱెలు మేకలు కలిసి మేయనీయ్యడం, రాత్రులందైతే వాటిని వేరుచేయడం ఆనాటి అలవాటుగా ఉండేదట. కొందరు దీనిని "గొఱ్ఱెల - మేకల ఉపమానం" అని పిలుస్తారు. ఇది "కేవలం కథయే" కాదని మనం గ్రహించాలి. తీర్పు నిజము, యిది నిశ్చయం (హెబ్రీ. 9:27; అపొ. 17:31).

ప్రభువును సేవించుటలో గల ప్రాముఖ్యతను తలాంతుల ఉపమానం తెలియజేస్తుంది. ఆయన సేవించే ఒక విధానాన్ని ఈ ఉపమానం తెలియజేస్తుంది - ఆకలిగొన్నవారికి, యిండ్లులేని వారికి, దిగంబరులకు,[14] రోగులకు, చెరసాలలో ఉన్నవారికి సహాయపడడం ఆయనను సేవించడం క్రింద లెక్కింపబడింది (మత్తయి 25-40),[15] ఇలా ప్రజలందరి పట్ల చేయవచ్చు (గలతీ. 6:10).

మత్తయి 25లోని తీర్పు, బోధలో ఎంత నమ్మకంగా ఉన్నామని కాదు, మన క్రియలో

ఎంత ప్రేమ కలిగియున్నామో అనే దానిపై ఆధారపడియుంటుందని కొందరు చెప్ప బూనారు. అయితే – లేఖనాల్లోనుండి ఈ లేఖనాన్ని వేరుచేయకుండునట్లు జాగ్రత్తపడదాం. బోధలోను, జీవితంలోను తప్పక సరిగా ఉండాలి (ఉదాహరణకు, తీతు. 2:1; యాకోబు 1:27బి). కొందరి రీజనింగ్ ఉపయోగించి, మత్తయి 25:31–46లో, క్రీస్తునందలి విశ్వాసం ప్రస్తావించబడలేదు గనుక, మన తీర్పుకు ఆధారం క్రీస్తునందలి విశ్వాసం గాక, మనం సత్క్రియలు చేశామా లేదా అనేదానిమీద ఆధారపడుతుందనే తీర్మానానికి రాలేము.

అదే సమయంలో, నైతికంగా పవిత్రంగా ఉండడం, సిద్ధాంత పరంగా సరిగా ఉండడం మాత్రమే సరిపోదు అనేది కూడా యిది చెప్పదు. మన భక్తి యితరులకు సహాయం చేయడంలో సహా ప్రదర్శింపబడవలసి యుంటుంది (యాకోబు 1:27ఎ). "తాను చూచిన తన సహోదరుని ప్రేమింపనివాడు చూడని దేవుని ప్రేమింపలేడు" (1 యోహాను 4:20బి). "కాబట్టి మేలైనది చేయనెరిగియు ఆలాగు చేయనివానికి పాపము కలుగును" (యాకోబు 4:17).

క్రీస్తు రాకడకొరకు సిద్ధపడియుండడం ఎంత ముఖ్యము? సిద్ధపడనివారు "నిత్య శిక్షకును," సిద్ధపడినవారు "నిత్యజీవమునకును" వెళ్లుతారు (మత్తయి 25:46). నీతిమంతులు శాశ్వత సంతోషానికి వెళ్లగా దుష్టులు సంపూర్ణంగా ఉనికిలో లేకుండగనే వెళ్లిపోతారని కొందరంటారు. కాని, పరలోకం "ఎంతకాలముంటుందో" నరకంకూడా అంతే కాలం ఉంటుందని మత్తయి 25:46 బోధిస్తుంది.[16] మనం ప్రభువుయొక్క రాకడకొరకు సిద్ధ పడవలసిన అవసరముంది!

## గొప్ప ఆవేశం కొరకు సిద్ధపడవలసిన అవసరం (మత్తయి 26:1-5, 14-16; మార్కు 14:1, 2, 10, 11; లూకా 22:1-6; యోహాను 13:1)

**యేసు: ముందుగా చెప్పుతున్నారు (మత్తయి 26:1, 2; యోహాను 13:1)**

ఒలీవకొండ చరియకు ప్రభువును ఆయన అపొస్తలులును విశ్రాంతికై వెళ్లిన తరువాత (మత్తయి 24:3) యెరూషలేము నాశనము, రెండవ రాకడను గూర్చిన ప్రసంగము చేసారు (మత్తయి 24, 25). మంగళవారం ముగింపు సమయంలో ఆ చర్చ ఆరంభమై, అస్తమయం దాటిన తరువాతకూడ కొనసాగియుంటుంది. అంటే యూదుల లెక్క ప్రకారం మరుదినానికి కొనసాగియుంటుంది. లెక్క ప్రకారం, ఆ చర్చ వెనువెంట ప్రభువు పలికిన పలుకులు పస్కాకు రెండు రోజులు ముందుగా పలుకబడ్డాయి (మత్తయి 26:2), అంటే, బుధవారం రోజున[17] కొద్ది సమయంలోనే ఆయన చనిపోతారని ఆ మాటలు గుర్తు చేస్తున్నాయి (మత్తయి 26:1, 2ను; మత్తయి 20:17–19తో పోల్చి చూడు).

క్రీస్తు ప్రస్తావించిన ఆ క్లుప్త ప్రతిపాదనను మించి, బుధవారంలో ఎక్కువ భాగం, గురువారంలోని తొలి భాగము ఆయన ఎలా గడిపింది మనకు రికార్డులో లేదు.[18] అది

తుఫానుకు ముందు నెమ్మది యన్నట్టుంది. శుక్రవారం గంటలు జరుగుతుండగా, ప్రభువువారి మానసిక పరిస్థితి ఎలాగుండిందో యోహాను 13:1 మనకు కొంతవరకు సూచిస్తుంది: "తాను ఈ లోకమునుండి తండ్రియొద్దకు వెళ్లవలసిన గడియ వచ్చెనని యేసు పస్కా పండుగకు ముందే యెరిగినవాడై, లోకములో ఉన్న తనవారిని ప్రేమించి, వారిని అంతమువరకు ప్రేమించెను." తాను ప్రేమించిన శిష్యులను సిద్ధపరచడంలో బుధ, గురువారాలు ఆయన గడిపియుంటారంటే ఆశ్చర్యం లేదు. ఆయన తప్పక తన తండ్రితో సంభాషించుచుండవచ్చు, సమీపంగా ఉన్న ఉపద్రవముకొరకు విశ్రమించ ప్రయత్నించియుండవచ్చు.[19] ఆయన కల్వరికొరకు సిద్ధపడుతున్నారు.

## సన్‌హెడ్రిన్: పన్నాగం పన్నుతుంది (మత్తయి 26:3-5; మార్కు 14:1, 2; లూకా 22:1, 2)

క్రీస్తు విశ్రమించి యుండవచ్చును, గాని ఆయన శత్రువులు విశ్రమించలేదు (మార్కు 14:1). ప్రధాన యాజకుడైన కయప భవనపు ప్రాంగణంలో సన్‌హెడ్రిన్ సభ కూడింది[20] (మత్తయి 26:3). గత కూడిక కయప[21] ఆధ్వర్యంలో జరిగింది. అప్పుడు క్రీస్తును చంపాలనే తీర్మానం చేయబడింది (యోహాను 11:47-53; 49 వచనాన్ని గమనించు). "వాగ్యుద్ధంలో" ప్రభువైన యేసును చిన్నబుచ్చాలన్న ప్రయాసలో విఫలమైన సభ, ఆయనను చంపాలనే కృత నిశ్చయంతో ఉంది. సమస్య ఏమంటే. పగటి పూట బహిరంగంగా ఆయనను పట్టుకొన భయపడుతున్నారు (లూకా 22:2బి), పోతే రాత్రులయందు ఆయనను పట్టుకొనలేక పోతున్నారు. ఎందుకంటె రాత్రులు ఆయన బసచేసే స్థలం వారికి ఎరుకలేకయుంది. పండుగ సందడి అయిపోతే గాని ఆయనను పట్టుకొన వీలుండదని వారు తలంచియుండవచ్చు.

## యూదా: అప్పగిస్తాడు (మత్తయి 26:14-16; మార్కు 14:10, 11; లూకా 22:3-6)

వారు ఎదురుచూడని విధంగానే సన్‌హెడ్రిన్ సందిగ్ధము తీరిపోయింది: క్రీస్తు అపొస్తలులలో ఒకడు పరిష్కారంతో వారియొద్దకు వచ్చాడు: "పండ్రెండు మందిలో ఒకడు ఇస్కరియోతు యూదా, ప్రధాన యాజకుల చేతికి ఆయనను అప్పగింపవలెనని పోగా" (మార్కు 14:10). ఏదో ఒక సాకుతో యూదా తక్కిన అపొస్తలులను విడిచిపెట్టియుంటాడు. సభ [సన్‌హెడ్రిన్] ఎక్కడ కూడిందో అతనికి తెలిసియుండవచ్చు. అక్కడికి చేరుకున్నాక, "-నేనాయనను మీకప్పగించినయెడల నాకేమి ఇత్తురని వారి నడిగెను" (మత్తయి 26:15ఎ).

వాడు "ఆయనను వారికేలాగు అప్పగింపవచ్చునో దానిని గూర్చి ప్రధాన యాజకులతోను అధిపతులతోను మాటలాడెను" (లూకా 22:4). ప్రభువు కార్యక్రమాలు యూదాకు తెలుసు గనుక (యోహాను 18:2 చూడు), అతడు వారిని ఆయన ఉండుచోటికి రాత్రివేళ నడిపింపగలడు. "జనసమూహము లేనప్పుడు" ఆయనను పట్టుకొనవచ్చు

(లూకా 22:6). సంగతులు యిలా మారుతూ వచ్చినందుకు సన్‌హెడ్రిన్‌కు, ఆనందం కలిగింది (మార్కు 14:11ఎ; లూకా 22:5). "వారు ముప్పది వెండి నాణెములను తూచి వానికి ఇచ్చిరి" (మత్తయి 26:15బి).

యూదా దుష్ట చర్య శతాబ్దుల కిందటి ప్రవచనాన్ని నిజం చేసింది (జెకర్యా 11:12).[22] తూచియిచ్చిన "వెండి నాణెములు" షెకెలులని, లేక దానికి సమానమైన విలువగలవని అనేకమంది నమ్ముతారు.[23] షెకెలు రమారమి నాలుగు దేనారములకు సమానం.[24] వెలువడిన ఈ సంగతులు సరియైనవైతే, ఒక సామాన్య కూలివాడు నాలుగు నెలలు సంపాదించే దానికి సమానం.[25] రమారమి ఒక "బానిసయొక్క ఖరీదు."[26]

ప్రభువు బంధింపబడిన తరువాత యూదా పొందబోయే దానికి ఆ ముప్పది వెండి నాణెములు "బజానా" అయ్యుండవచ్చు. మార్కు 14:11 ప్రకారం, సభవారు, "వానికి ద్రవ్యమిత్తుమని వాగ్దానము చేసిరి." లూకా రచన ప్రకారం, "అందుకు వారు సంతోషించి వానికి ద్రవ్యమియ్య సమ్మతించిరి" మరియు అతడు "అందుకు ఒప్పుకొనెను" (లూకా 22:5, 6). ఈ ముప్పది వెండి నాణెములు కేవలం బజానా డబ్బు అయ్యున్నట్టయితే, అతడు "ఆయనను అప్పగించుటకు తగిన సమయమును కనిపెట్టుచుండెను" (మత్తయి 26:16).[27]

"చరిత్ర యొక్క గూఢమైన ప్రశ్నలలో" యూదా అప్పగింత ఒకటిగా పిలువబడింది.[28] అంధకారమైన ఆ దినం మొదలుకొని, ఎందుకు అనే ప్రశ్నతో జనులు సతమత మౌతున్నారు. లేఖనాల్లో ప్రస్తావించబడిన ప్రాథమిక ఉద్దేశం యూదా యొక్క పేరాశ (మత్తయి 26:14, 15; యోహాను 12:6 చూడు). కొన్ని దినాల క్రిందట ప్రభువు గద్దించిన దానితో యూదా యింకా బాధపడుతునే ఉండవచ్చు (యోహాను 12:4–8). ప్రభువుకున్న జనాభిమానాన్ని సొమ్ముచేసికోలేక పోయినందుకు అతడు నిరాశ పడియుండవచ్చు కూడా.[29]

H. I. Hester యిలా రాశాడు,

> యెరూషలేములో యేసు రాజ్యానికి సంబంధించి ముందుగానే అతనికి అనుమానాలున్నాయి. భౌతిక ఉపకారాలకు సంబంధించినంతమట్టుకు అది కూలిపోతున్నట్టు అతడు గ్రహించాడనడంలో సందేహం లేదు. యేసుతో ఉండడంలో ఎక్కువ మేలులేదని అతడు గుర్తించాడు. నూతన కార్యమునకై చేసిన సాహసమంత కూలిపోబోతున్నందున, ప్రస్తుతం తాను ఏమి పొందగలడో దానివలన లబ్ది పొందాలని తాను ఆలోచించుకొనియుండవచ్చు.[30]

యూదాకు దోషరహితమైన భావాలున్నట్టు కొందరు ఆరోపించారు,[31] అతని ఉద్దేశాలు పవిత్రమైనవే అయితే, సాతాను అతని జీవితాన్ని వశపరచుకొని యుండేవాడు కాదు. "సాతాను యూదాలోనికి ప్రవేశించాడు" (లూకా 22:3; యోహాను 13:27 చూడు).[32] ఎదురాడలేని స్థితిలో సాతాను యూదాను వశపరచుకున్నాడని దీని ఉద్దేశం కాదు (యాకోబు 4:7 చూడు). కాని, "ఆయనను అప్పగింపవలెనని సీమోను కుమారుడైన ఇస్కరియోతు యూదా హృదయములో అపవాది ఇంతకుముందు ఆలోచన పుట్టించి యుండెను" (యోహాను 13:2).[33] మన మనస్సుల్లో ఆలోచనలను ఎలా పుట్టిస్తాడో,

అపవాది ఆలాగే యూదా మనస్సులోను పుట్టించాడు: మన చుట్టునున్న సంఘటనలను తప్పు తెలియకుండ సరికట్టి అపవాది ఈ పని చేస్తాడు. సాతాను యూదాను ఎందుకు ఆకర్షించగలిగాడు? మోసగాని స్వాధీనానికి తనను తాను అప్పగించుకున్నాడు గనుక.

ఏర్పాట్లన్నీ చేయబడ్డాయి, యూదా ప్రభువునొద్దకును తక్కిన అపొస్తలుల యొద్దకును తిరిగివచ్చాడు.[34] బయటికి, గతంలో ఉన్నట్టే యిప్పుడును ఉన్నట్టు కన్పించాడు;[35] అయితే లోపల, ఒకే ఆలోచన అతని హృదయాన్ని ఆక్రమించుకొనియుంది: "సభవారితో నా కాంట్రాక్టు నెరవేర్చుకునేది ఎలాగా? అనేదే అతని ఆలోచన." వాడప్పటినుండి "ఆయనను అప్పగించుటకు తగిన సమయము కనిపెట్టుచుండెను" (మత్తయి 26:16).

## పస్కాకొరకు సిద్ధపడుట (మత్తయి 26:17-20; మార్కు 14:12-18ఎ; లూకా 22:7-18, 24-30)

(మనం సమయాన్ని లెక్కించేలా), "బుధవారం రాత్రి భూమిమీద కడసారిగా ప్రభువు నిద్రించారు. గురువారం ఉదయం లేచారు మరెన్నడు నిదురించలేదు."[36] గురువారం, పస్కాకు ముందు రోజు, "పులియని రొట్టెల పండుగలో మొదటి దినమందు" (మత్తయి 26:17; మార్కు 14:12; లూకా 22:7) ప్రత్యేకమైన పండుగకు సిద్ధపాటు చేసే దినమది.[37] ఈ దినమున, "పస్కాపశువును వధించు"తారు (లూకా 22:7 ; మార్కు 14:12) ఆ భోజనం సూర్యాస్తమయం తరువాత జరగాలి (యూదుల లెక్క ప్రకారం శుక్రవారం).

### పస్కా సిద్ధపరచబడింది (మత్తయి 26:17-19; మార్కు 14:12-16; లూకా 22:7-13)

"శిష్యులు యేసునొద్దకు వచ్చి - పస్కాను భుజించుటకు మేము నీకొరకు ఎక్కడ సిద్ధపరచ గోరుచున్నావని అడిగిరి" (మత్తయి 26:17). ఈ సిద్ధపాటుకు ప్రభువు పేతురు యోహానులను పంపారు (లూకా 22:8; మార్కు 14:13 చూడు). -"మీరు పట్టణములోనికి వెళ్లుడి; అక్కడ నీళ్లకుండ మోయుచున్న యొక మనుష్యుడు మీకెదురుపడును" అంటూ ప్రభువు వారికి తెలిపారు (మార్కు 14:13ఎ). సాధారణంగా నీళ్లకుండలు మోసేది స్త్రీలు. పురుషులు కారు, గనుక ఆ మనిషిని కనుగొనడం సులభమే. ఆ వ్యక్తి వెంట వెళ్లుడని ప్రభువు వారికి తెలిపారు: "వాడు ఎక్కడ ప్రవేశించునో ఆ యింటి యజమానుని చూచి - నేను నా శిష్యులతో కూడ పస్కాను భుజించుటకు నా విడిది గది యెక్కడనని బోధకుడడుగుచున్నాడని చెప్పుడి" (మార్కు 14:13బి-14; మత్తయి 26:18 చూడు).

ఆయన ఎక్కడున్నది యూదా సన్హెడ్రిన్‌కు తెలుపకుండా ఉండడానికి క్రీస్తు ఈ పద్ధతి ఉపయోగించినట్టు కొందరు సూచించారు. లేకుంటే, అనేకమైన ప్రముఖ సంఘటనలు-ప్రభు రాత్రిభోజన స్థాపన, "గొప్ప వీడ్కోలు చర్చ" (యోహాను 14-16), ప్రభువారి ప్రార్థన (యోహాను 17) గెత్సేమనే తోటలో జరిగిన సంభవం - జరిగియుండేవి

కాదు. ఈ సంభవాలు ఒకదాని తరువాత ఒకటి జరగడానికి ప్రభువు వీటిని ముందుగా ఏర్పాటు చేసికొన్నారా? లేక ఆయన తన దైవికమైన భవిషత్ జ్ఞానాన్ని ఉపయోగించాడో, మనకు తెలియదు.

ఆ యింటి యజమానుడు "సామాగ్రితో సిద్ధపరచబడిన గొప్ప మేడగది మీకు చూపించును" అని ప్రభువు పేతురు యోహానులకు తెలిపారు (మార్కు 14:15ఎ). దైవప్రేరేపితంకాని పారంపర్యం ప్రకారం, పెంతెకొస్తుకు ముందు అపొస్తలులు కూడియుండిన "మేడగది" యిదే (అపొ. 1:12, 13). ఇది మార్కు తల్లియొక్క సొంత యిల్లయినట్టు కొందరు ఊహిస్తారు (అపొ. 12:12). ఈ యిల్లు ప్రభువు యొక్క శిష్యులలో ఒకనికి చెందినదైయున్నట్టుంది (మత్తయి 26:18 చూడు); అంతకుమించి లేఖనాల్లో మనకు ఏ సమాచారము లేదు.

"సామాగ్రితో సిద్ధపరచబడిన గొప్ప మేడగది" వారికి చూపిస్తాడని ప్రభువు ఆ యిద్దరు అపొస్తలులకు వాగ్దానం చేశారు (మార్కు 14:15బి). అన్ని విధాలా గది సిద్ధంచేయబడియున్నట్టుంది. కాళ్లు కడుగుకొనడం భోజనం చేయడం మాత్రమే యిక పనులు (యోహాను 13:3–5 చూడు). పులిసిన దానికొరకైన వెదకులాట కూడా ముగిసిపోయి ఉండవచ్చు (నిర్గమ. 12:15 చూడు).[38]

"ఆయన వారితో చెప్పినట్టు [పేతురు యోహానులు] కనుగొని పస్కాను సిద్ధపరచిరి" (మార్కు 14:16).[39] చాలా తతంగం ఉంటుంది: అప్పటి గొర్రెపిల్లయే కొనబడలేదనుకో, దాన్ని కొనుక్కురావాలి[40]– అది నిర్దోషమైనదై యుండాలి (నిర్గమ. 12:5). వైదిక విధానంలో చంపబడడానికి దాన్ని దేవాలయానికి తీసికొని పోవాలి. అక్కడ శిష్యులు దాన్ని చంపాలి. రక్తాన్ని పట్టి యాజకుడు బలిపీఠం వద్ద దాన్ని పోయాలి, బలిపీఠం మీద దహించడానికి కొన్ని భాగాలను తీసికొన్న తరువాత (లేవీ. 3:3–5), మిగిలిన జంతువును సొంతగాళ్లకు అప్పగించాలి. అప్పుడు గొర్రెపిల్లను కాల్చాలి (నిర్గమ. 12:8). సిద్ధపరచడంలో గాని ఆ పండుగ సమయంలోగాని ఆ గొర్రెపిల్ల ఎముకలలో ఏది విరిగిపోకుండ జాగ్రత్తపడాలి (నిర్గమ. 12:46; సంఖ్యా. 9:12)[41] పస్కా భోజనానికి సంబంధించిన యితర భోజన పదార్థాలను తెచ్చుకోవాలి, ఈ క్రింది విధంగా సిద్ధపరచుకోవాలి:[42]

- పులియని రొట్టె (నిర్గమ. 12:8, 18–20; 13:6, 7 ; 34:18, 25; లేవీ. 23:6; సంఖ్యా. 9:11; 28:17), "బాధను స్మరణకు తెచ్చు పొంగని ఆహారము" (ద్వితీయో. 16:3, 8).
- ద్రాక్షారసము (మత్తయి 26:27, 29 చూడు). ప్రభువువారి దినాల్లో, నాలుగు గిన్నెల ద్రాక్షారసాన్ని ఉపయోగించడం ఆచారం,[43] నిర్గమ. 6:6, 7లోని నాలుగు వాగ్దానాలను అవి పారంపర్యంగా సూచిస్తాయి.
- చేదు కూరలు (నిర్గమ. 12:8, సంఖ్యా. 9:11), ఐగుప్తు దాస్యపు దుఃఖాన్ని గుర్తు చేయడానికి.
- చిక్కటి పండ్ల రసము వినగరు లేక ద్రాక్షారసముతో తడిపిన పాత్ర,[44] ఐగుప్తులో

ఇశ్రాయేలు యిటుకలు చేసిన మట్టిని గుర్తు చేసికొనడానికి.[45]

## పస్కాను ఆచరించారు (మత్తయి 26:20 మార్కు 14:17, 18ఎ; లూకా 22:14–18)

సిద్ధపరచిన స్థలానికి[46] ప్రభువైన యేసు "తన పండ్రెండు మంది శిష్యులతో కూడవచ్చెను" (మార్కు 14:17). రబ్బీల బోధ ప్రకారం, పదిమందికిపైన ఇరువది మందికి లోపు ప్రతి గొర్రెపిల్లను తినవలసి యుంటుంది.[47] కాల్చిన గొర్రెపిల్ల మాంసాన్ని పదముగ్గురు పంచుకోబోతున్నారు, చేతులతో తినేలా దానిని ముక్కలుగా కోస్తారు.[48]

పస్కా భోజనంతో నింపబడిన బల్లను ఆనుకొని ప్రభువు కూర్చుండియున్నారు (మత్తయి 26:20; మార్కు 14:18ఎ; లూకా 22:14).[49] యోహాను ఆయన కుడివైపున కూర్చున్నాడు (యోహాను 13:23) యూదా ఆయన ఎడమవైపు ఉండియుండ వచ్చు,[50] తక్కినవారు బల్లచుట్టు యిక్కడ అక్కడ చెదరియున్నారు. ఆయన కన్నులు ప్రేమతో ఉట్టిపడుతున్నాయి (యోహాను 13:1, 34లను చూడు). "అప్పుడాయన–నేను శ్రమపడకమునుపు మీతోకూడా ఈ పస్కాను[51] భుజింపవలెనని మిక్కిలి ఆశపడితిని. అది దేవుని రాజ్యములో నెరవేరువరకు ఇక ఎన్నడును దాని భుజింపనని మీతో చెప్పు చున్నాను" (లూకా 22:15, 16).

"పస్కా దేవుని రాజ్యములో నెరవేరుతుందన"దంలో క్రీస్తు ప్రభువు అర్థమేమి? క్రీస్తువారి యాగము పస్కా లాంటిదని మనం సాధారణంగా అనుకుంటాం, అది నిజమే (1 కొరింథీ. 5:7; యోహాను 1:29, 36; 1 పేతురు 1:18, 19; హెబ్రీ. 9:14; ప్రకటన 5:6, 12). అయితే, "అది దేవుని రాజ్యంలో నెరవేరుతుందని" ప్రభువు తెలిపారు. గత విడుదలను జ్ఞాపకం చేసేది మాత్రమేగాక, భవిష్యత్తు విడుదలను సూచించేదని యూదులు తలంచేవారు. ఆ తలంపును నిర్ధారిస్తూ, ఆ విమోచన మెస్సీయ రాజ్యంలో నెరవేర్చబడుతుందని చెప్పారు.

ఆ రాజ్యము సంఘమే (మత్తయి 16:18, 19), క్రీస్తు రక్తము రక్షించిన జనుల కూటమి (ఎఫెసీ. 1:22, 23; 2:16; 5:23, 25). ఇశ్రాయేలీయుల విడుదలను పస్కా గుర్తుచేసినట్టు, మన పస్కా పశువును వధించుటవలన, దేవుడు "అంధకార సంబంధమైన అధికారములోనుండి విడుదలచేసి తాను ప్రేమించిన తన కుమారుని రాజ్య నివాసులనుగా" చేసెను (కొలస్సీ. 1:13). పస్కా "అంతిమ నెరవేర్పు దేవుని రాజ్యమైన సంఘంలో కన్పిస్తుంది."[52]

అది రాజ్యములో నెరవేరిన తరువాత ఈ భోజనాన్ని ఆయన మరల చేస్తానని చెప్పారు. "భుజించు" అనేది "పాల్గొను" అనే అలంకార రూపంలో ఉపయోగించబడింది. మెస్సీయ రాజ్యపు రాక గొప్ప విందుతో మహోత్సవంగా జరుగుతుందని యూదులు అనుకునేవారు (యెషయా 25:6–8; లూకా 13:29; 22:30లను చూడు). రాజ్యము భౌతికమయ్యింది కానందున (యోహాను 18:36), భోజనము కూడా భౌతికమయ్యింది కాదు. మెస్సీయ విందుకు సంబంధించిన చిట్టచివరి నెరవేర్పు పరలోకంలో జరుగుతుంది (ప్రకటన 19:7–9[53]); అయితే ఈ జీవితంలో కూడ, సంఘ/రాజ్యములో ఉన్న మనం

ఆత్మసంబంధమైన విందును అనుభవిస్తాం. ఆత్మసంబంధమైన ఆశీర్వాదముల విందులో క్రీస్తు ప్రభువు కన్పించకయే పాల్గొనువారై యున్నారు (ఎఫెసీ. 1:3; ప్రకటన 3:20; మత్తయి 18:20).

విందు ఆరంభకాలంలో, ఒక పాత్రనెత్తుకొని, కృతజ్ఞతాస్తుతులు చెల్లించి, తన పన్నిద్దరు శిష్యులతో యిలా అన్నారు: "-మీరు దీనిని తీసికొని మీలో పంచుకొనుడి" (లూకా 22:17). ఇది ప్రభురాత్రి భోజనపు పాత్ర కాదు; ఆ రాత్రి భోజనపు చివరిలో అది వస్తుంది (లూకా 22:20 చూడు). పస్కా పండుగకు సంబంధించి వాడబడే పలు గిన్నెలలో యిది మొదటిది. ముందుగా చెప్పబడిన భావనను క్రీస్తు తిరిగి చెప్పారు: "ఇకమీదట దేవుని రాజ్యము వచ్చువరకు నేను ద్రాక్షారసము త్రాగనని మీతో చెప్పుచున్నాను" (లూకా 22:18). క్రీస్తు వారి మరణం, సమాధి, పునరుత్థానాల తరువాత వచ్చిన తొలి పెంతుకొస్తు దినాన సంఘ/రాజ్యం వచ్చింది. ముందుగానే గమనించినట్టు, మనం అనుభవించే ఆత్మసంబంధమైన విందులో ఆయన మనతో పాలుపొందుతారనేది ప్రభువు మాటల్లో వర్తింపైయున్నది. ఏదియెలాగున్నా, తరువాత పాఠంలో మనం చూడబోతున్నట్టు, మనం ప్రభువు రాత్రి భోజనంలో పాలుపొందడంలో ఆయన మాటలకు ప్రత్యేకమైన వర్తింపు ఉంది.

### పస్కాకు అంతరాయం కలిగింది (లూకా 22:24-30)

ప్రేమ సమాధానాల వాతావరణంలో విందు ఆరంభమయ్యింది, కాని శిష్యులలో ఎవరు అతి ముఖ్యులు అన్న పాత కలహంతో అది పాడుచేయబడింది (24 వ.; మార్కు 9:34; లూకా 9:46).[54] రాజ్యము అనే ప్రస్తావనతో అది చెలరేగి ఉండవచ్చు. లేదా కూర్చునే స్థలాలను ఏర్పాటు చేయడంలో అది ప్రారంభమై ఉండవచ్చు. కారణం ఏదైనా సంకుచితమైన బుద్ధి, స్వార్థం, అప్రస్తుతమైన తగవు ప్రభువు హృదయాన్ని వేధించి యుండవచ్చు. మరల, ఎంతో నెమ్మదిగా, (శాంతంగా) స్థానాన్ని బట్టి గాక, సేవచేసేదాని మీదనే రాజ్యంలోని గొప్పతనం ఆధారపడియుంటుందని ఆయన తన శిష్యులకు గుర్తు చేశారు (లూకా 22:25-27; మత్తయి 18:1-5; 20:25-28; 23:10-12).

ఆయన పట్ల వారు కనుపరచే నమ్మకం మరువబడదని ఆయన అభయమిచ్చారు. తాను అనుభవించబోయే శోధనలో తనతో నిలిచియున్నందుకు ప్రతిఫలం పొందుతారని ఆయన తెలియజేశారు (లూకా 22:28). సంఘ/రాజ్యంలో వారు ప్రధాన భాగమై యుంటారన్న సంగతిని (29 వ.; 1 కొరింథీ. 12:28), తనతో వ్యక్తిగతమైన సన్నిత సంబంధాన్ని వారు కలిగియుంటారనే వాస్తవాన్ని ఆయన వారికి ఎరుక చేశారు (లూకా 22:30ఎ). వారు ఆయనతో ఏలుతారని కూడా తెలిపారు (30బి వ.).[55]

## ముగింపు

సేవ చేయమని ఆయన కేవలం మాటలతోనే చెప్పలేదు; వారి పాదములను కడుగుటవలన వినయమైన సేవను వారియెదుట ప్రదర్శించారు (యోహాను 13:2-

20). మన తరువాత పాఠంలో, ఆ సంఘటనను గూర్చియు, ప్రభురాత్రి భోజనానికి సంబంధించిన వాటిని గూర్చియు చదువుతాం. మన ప్రధాన అంశం ప్రభురాత్రి భోజన స్థాపనను గూర్చియుంటుంది.

ముగింపులో, సిద్ధపాటును గూర్చిన చర్చనీయాంశానికి తిరిగి వద్దాం. ప్రభువు ఏదో ఒక దినాన వస్తారు; అది ఈ రోజే అయ్యుండవచ్చు కూడా (మత్తయి 24:36, 42–44). నీవు సిద్ధముగా ఉన్నావా?

## నోట్సు

తలాంతుల మీద, పదిమంది కన్యకలమీద, తీర్పు దృశ్యంమీద ప్రసంగాలు చేయవచ్చు. పస్కా పండుగ మీద ఒక పాఠం. "ప్రతి క్రైస్తవుడు ఏమి చేయగలడు?" అనే దానికి మత్తయి 25:31–46ను ఉపయోగించి ప్రసంగించవచ్చు. రాజ్యంలో గొప్ప కార్యాలు చేయలేకపోతే, వారేమి చేయడానికి యోగ్యతలేనివారైనట్టు కొందరు తలంచుతారు, మనలో ప్రతి ఒక్కరు ఆకలిగొన్న వారికి ఆహారం పెట్టడంలాటి పనులు చేయగలరు. "గొప్పపనులే పెద్దగా చెప్పబడవు" అంటూ ఈ విషయాలను నొక్కి పలుకుతూ ప్రసంగించవచ్చు. యూదా శీలాన్ని గూర్చి బోధించకపోయినట్టయితే, దాన్ని ఉపయోగించ వచ్చు.

---

సూచనలు

[1]తన మరణానికి ముందు ప్రభువైన యేసు చేసిన చివరి భోజనమిది. [2]ఆయనను చంపడానికి సన్‌హెడ్రిన్ సిద్ధపడినట్టు మనం చూడగలం. [3]Quoted in *Bartlett's Familiar Quotations, Expanded Multimedia Edition* (Time Warner Electronic Publishing, 1995). [4]*Parousia* = రెండవ రాకడకు సాంకేతిక పదం. [5]ఆ దినాల్లో, వివాహంకాని యూదుల స్త్రీలను కన్యకలనేవారు. [6]యూదుల వివాహ ఆచారాల కొరకు "ప్రకటన, 9" ట్రూత్ ఫర్ టుడే ఆంగ్ల సంచికలో చూడు. కన్యకలు పెండ్లికుమార్తె యింటి దగ్గర పెండ్లి కుమారుని కొరకు వేచియుందురు, అయితే సాధారణముగా పెండ్లి కుమారుని యింటి దగ్గర వరుడు పెండ్లి కుమార్తెతో తిరిగి వచ్చుటను ఎదురు చూస్తు ఉందురు. [7]ఇవి ప్రమిదలైయుండవచ్చు. ఆ దినాల్లో యిలాటివి సాధారణంగా ఉపయోగింపబడేవి (మత్తయి 5:15). ప్రభువు చెప్పదలచింది దివిటీలను గురించిన కొందరు తలస్తారు. ఉత్సవ సమయాల్లో దారి చూపడానికి దివిటీలే ఎక్కువ ఉపయోగపడతాయి. ఒక కట్టికి ఒక వైపు బట్టను చుట్టి వెలిగించేదానిని Usలో దివిటీ అంటారు. అది ఫ్లాష్ లైటు కాదు. [8]ఒక సువార్తికుడు, "అయిదుగురు బుద్ధిమంతులు, మరియు అయిదుగురు కానివారు" అని అన్నాడు. [9]మత్తయి 25:12 "ఎరుగుట" – అనుకూలంగా "ఎరిగియుండుట అనే భావం" ఇంతకు వారెవరో యజమానునికి తెలియకపోలేదు. అయితే ఉత్సవంలో వారు భాగమైయుండడం వారికి అనుగ్రహింపబడలేదు (మత్తయి 7:23తో పోల్చి చూడు). [10]"క్రీస్తు జీవితం, 5"ను చూడు.

[11]ఉపమానాలను గూర్చి వివరణతో కూడిన పఠనం కొరకు "ప్రభువు కొరకు సమస్తం నష్టంగా ఎంచుకొనుట" అనే పాఠమును చూడు. [12]ఈ ఉపదేశంపై సంక్షిప్త వివరణకు "ప్రకటన, 1" ట్రూత్ ఫర్ టుడే ఆంగ్ల సంచికను చూడు. [13]తీర్పు దినం ఒక్కటేనని బైబిలు అంటుంది (హెబ్రీ. 9:27 చూడు). మత్తయి 25:31–46లో వివిధములైన తీర్పులున్నాయని కొందరు బోధిస్తారు. [14]చాలినంత వస్త్ర లేకపోవడాన్ని లేఖనం వస్త్రహీనతగా వర్ణించింది. [15]చెరసాలలో చూడ వచ్చితిననేది, విశ్వాసమునుబట్టి చెరలోనున్న సహోదరులకు సంబంధించినదైయుంటుంది (మత్తయి 25:40, 45; అపొ. 9:4 చూడు). [16]జీవమునకును, శిక్షకును – నిత్యము అనేది ఒకే విధానంగా చెప్పబడింది – జీవము నిత్యమైతే శిక్షకూడా నిత్యముంటుంది. [17]అనుబంధపు పాఠంలో ఆఖరి వారం పై వృత్తాంతాన్ని చదువుటలో కొద్దిగా ఎక్కువ సమయం తీసుకుందాం. "క్రీస్తు మృతినొందిన దినమేది" అనే పాఠాన్ని "క్రీస్తు జీవితం, 7"లో చూడు. [18]కొన్ని సంఘటనలను ఈ పొందిక పఠనములో మంగళవారం, బుధవారం ఉదయాన ఉంచాం. బేతని విందు చాలా దినాలకు ముందుగానే జరిగినట్టు యోహాను

తెలిపినప్పటికి, కొందరు బుధవారం జరిగినట్టు చెప్తుతారు (యోహాను 12:1, 2, 12). [19]అటు పిమ్మట దాదాపు 36 గంటలవరకు ఆయనకు నిద్ర ఉండదు. [20]క్రీస్తుకు అనుకూలమైన సన్‌హెడ్రిన్ సభ్యులు పిలువబడకపోవచ్చు (నీకొదేము, అరిమత్తయి యోసేపు వంటి వారు).

[21]కైఫ పై వివరణకు "క్రీస్తు జీవితం, 5"ను చూడు. [22]"క్రీస్తు జీవితం 6"లో మత్తయి 27:9 పై వ్యాఖ్యానాన్ని చూడు. [23]D. H. Wheaton, "Money," in *The Illustrated Bible Dictionary*, Part 2, ed. N. Hillyer (Downer's Grove, Ill.: Inter Varsity Press, 1980), 1022. [24]"క్రీస్తు జీవితం, 4"ను చూడు. [25]తొలిగా యూదా ఎంత పుచ్చుకున్నాడు అనే దాని విషయమై లెక్కించుటకు నాల్గు మాసాల పని చేసినవాని ఆదాయమును వివరించు. [26]F. LaGard Smith, *The Narrated Bible in Chronological Order* (Eugene, Oreg: Harvest House Publishers, 1984), 1453. నిర్గమ. 21:32 చూడు. [27]యూదా ముప్పది వెండి నాణెములు పుచ్చుకున్నట్టే గుర్తించాలి (మత్తయి 27:3, 5). [28]బి.యస్. డీన్, "బైబిలు చరిత్ర యొక్క సంక్షిప్త వర్ణన" అనే రచనను చూడు. [29]"క్రీస్తు జీవితం, 3"ను చూడు. [30]H. I. Hester, *The Heart of the New Testament* (Liberty, Mo.: Quality Press, 1962), 195.

[31]యేసు తన భౌతికమైన రాజ్యాన్ని స్థాపించుటకు యూదా యేసుని బలవంత పెట్టాడని కొందరంటారు. యూదా చర్యల ఫలితాలను అతను ముందుగా అలోచించలేదనేది నిజమే (మత్తయి 27:3–5), అయితే అతని ద్రోహ చర్యకు బైబిలులో ఎక్కడా గొప్ప ఉద్దేశమున్నట్టు తెలుప లేదు. [32]గతంలో ఆయన అతనిని సాతాను అని సూచించారు (యోహాను 6:70), "క్రీస్తు జీవితం, 3"లో చూడు. [33]సాతాను ఒకని మనస్సునింపి వానిచే అబద్ధమాడించిన ఉదాహరణ ఉంది (అపొ. 5:3, 4 చూడు). [34]పస్కా భోజనం కొరకు యూదా ప్రభువుతోను ఆయన శిష్యులతో కూడను వెళ్లాడు. [35]యూదా చేస్తున్నదంతా ప్రభువుకు తెలుసు గాని తక్కిన శిష్యులకు మాత్రం అనుమానం కూడా రాలేదు. [36]బి.యస్. డీన్, "బైబిలు చరిత్ర యొక్క సంక్షిప్త వర్ణన" అనే రచనను చూడు. [37]J. W. McGarvey and Philip Y. Pendleton, *The Fourfold Gospel or A Harmony of the Four Gospels* (Cincinnati: Standard Publishing Co., 1914), 644. [38]పస్కా పండుగకు కావలసిన వస్తువులన్నియు యింటి యజమానుడు ఏర్పాటు చేసియుండే అవకాశముంది. [39]పస్కాను గూర్చిన వివరణకు *and* "*Narrative Preaching, 1*" ట్రూత్ ఫర్ టుడే ఆంగ్ల సంచికను చూడు. [40]మిష్నా (Pesahim 9.5)లో చెప్పబడినట్టు గొర్రెపిల్ల మూడు రోజులకు ముందే ఏర్పరచబడాలి.

[41]ఆయన ఎముకలలో ఏదియు విరువబడలేదు అనే దానితో సంబంధం కలిగియుంది (యోహాను 19:31–36). [42]యేసు దినాలలోని పస్కాను గూర్చిన విషయం పాత, క్రొత్త నిబంధనల నుండి వస్తాయి. సమకాలికుల యూదుల ఉపదేశం ఆనాటి నుండి భద్రపరచబడి జోసిఫస్ రచనలలో కన్పిస్తాయి. పండుగలో ఉపయోగించిన వాటిని మిష్నాలో వివరించబడింది (Pesahim 10.1, 3-5). [43]Alfred Edersheim, *The Life and Times of Jesus the Messiah,* New Updated Version (Peabody, Mass.: Hendrickson Publishers, 1993), 809. [44]రొట్టె ముక్కలుగా తుంచుకొని పేస్టువంటి పండ్ల రసపు పాత్రలో ముంచుకొని తింటారు. యోహాను 13:26లో సూచింపబడింది యిది కావచ్చు కాకపోవచ్చు. [45]Edersheim, 809, n.19. [46]"క్రీస్తు మరణించిన దినం"లో వివరణ చూడు. [47]Marvin R. Wilson, "Passover," *International Standard Bible Encyclopedia*, gen.ed. James Orr (Grand Rapids, Mich.:Wm. B. Eerdmans Publishing Co., 1939), 3:677. This teaching is given in the Babylonian Talmud (Pesahim 64b). [48]భోజన సమయంలో భోజనము చేయుటకు పాత్రలను (స్పూనులాంటివి) ఉపయోగించరాదు. [49]Leonardo da Vinci's - (1495-98 క్రీ.శ.) లోని చివరి రాత్రి భోజనపు చిత్రం తన కాలంలో ఇటలీలోని తినే అలవాట్లను చిత్రిస్తుంది కాని, క్రీస్తు కాలపు పాలస్తీనా అలవాట్లను కాదు. [50]బహుశ యేసు దానితో కూడా ముంచబడి ఉండేవారు, ఒకరు దగ్గరగా ఉండి ఉండవచ్చు(మత్తయి 26:23, యోహాను 13:26లను చూడు).

[51]యేసు పస్కా భోజనమును చేసిన వాస్తవాన్ని తన శిష్యులకు తెలియజేసినప్పటికీ (మత్తయి 26:18; మార్కు 14:14; లూకా 22:11), ఈ భోజనం పస్కా పండుగ భోజనం కాదని కొందరంటారు. అయితే, ఆ రాత్రికి ముందు చేసిన భోజనమట. దీనికి ఆధారంగా యోహాను 13:1ని ఉపయోగిస్తూ, ఈ వాక్యం రాత్రి భోజనపు కాలాని సూచిస్తుందంటారు. అయితే, దీనికి సంబంధించిన లేఖనాలన్నిటిని ఆలోచించినప్పుడు పస్కాకు ముందుగా చేసిన భోజనాన్ని యోహాను 13:1 తెలుపగా, పస్కా భోజనమును గూర్చి 2వ వచనం ఆరంభంలో తెలుపబడింది. యేసు యొక్క ఆఖరి గడియలను గూర్చిన కాలాన్ని "క్రీస్తు మృతినొందిన దినమేది?" అనే పాఠమును "క్రీస్తు జీవితం, 7"లో చూడు. [52]Richard Rogers, *The Life of Christ and His Teaching* (Lubbock, Tex.: Sunset International Bible Institute Exter-

nal Studies Department, 1995), 84. [53]"The Marriage Feast of the Lamb" in "Revelation, 9," *Truth for Today* (October 1999): 28-35. [54]ఈ వివాదాన్ని సాయంకాలపు చివరిలో లూకా ఉంచాడు. మన తరువాత పాఠం కాళ్లు కడుగుట అనే అంశం పై ఉన్నందున ఈ అంశాన్ని నేను ఇక్కడ ఉంచాను. ఆఖరి రాత్రి భోజనము గూర్చిన కాలక్రమ పట్టికను ఆ పాఠములో చూద్దాం (ప్రత్యేకించి ఫుట్ నోట్సు చూడు). [55]మత్తయి 19:28లో పంద్రెండు సింహాసనాలమీద ఆశీనులై ఇశ్రాయేలు పంద్రెండు గోత్రముల వారికి వారు తీర్పు తీర్చుదురని ప్రభువు గతంలో వాగ్దానం చేశారు, "క్రీస్తు జీవితం, 5"లో చూడు.